# విజ్ఞాన్స్‌లో ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్, డీఎస్టీ ఎస్‌టీఐ హబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ వర్క్‌షాప్‌ను ప్రారంభించామని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ '' రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ మైక్రోబ్స్ అండ్ ప్లాంట్స్: బేసిక్ టు అప్లైడ్ ఆస్పెక్ట్స్₹ అనే అంశంపై ట్రైనింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యూఢిల్లీలోని ఐసీఏఆర్–ఐఏఆర్ఐలోని డివిజన్ ఆఫ్ మైక్రోబయోలజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఓంకార్ నాథ్ తివారీ మాట్లాడుతూ సైనో బ్యాక్టీరీయాలోని స్పిరులిన అనే రకాన్ని అభివృద్ధి చేసి ఆహారంగా తీసుకోవడం వలన మానవ శరీర ఎదుగులకు ఉపయోగపడే ప్రోటీన్లను తయారుచేయవచ్చన్నారు. వీటిని శాఖాహారులు కూడా తీసుకోవచ్చునని, ఇవి మాంసకృత్తులతో సమానంగా మానవాళికి ప్రోటీన్లు అందజేస్తాయని విద్యార్థులకు తెలియజేసారు. అంతేకాకుండా వీటి ద్వారా జీవ ఎరువులను కూడా ఉత్పత్తి చేయవచ్చుననని పేర్కొన్నారు. సైనో బ్యాక్టీరీయాలోని  రకకరాల బ్యాక్టీరియాలను డెవలప్ చేయడం ద్వారా బయో ఇంధనాన్ని తయారుచేయవచ్చునని వెల్లడించారు. వీటి ద్వారా కెమికల్స్‌ను ఉపయోగించకుండా సహజ వర్ణ రంగులను కూడా తయారుచేయవచ్చునన్నారు. కార్యక్రమంలో ఇండస్ట్రీ ప్రముఖులు, దేశంలోని ప్రముఖ ఎన్ఐటీ, సెంట్రల్ యూనివర్సిటీల ప్రముఖులు, యూనివర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.